GOVERNMENT OF ANDHRA PRADESH
A B S T R A C T

STATE ACTS – Telugu translation of certain State Acts – Publication of State Acts in the Andhra Pradesh Gazette Part IV-C-Extraordinary as authoritative Text – Orders - issued.

- - - -

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సంక్షిప్తి

అధికార భాష — రాష్ట్ర చట్టములు — కొన్ని రాష్ట్ర చట్టముల తెలుగు అనువాదము — ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచిక భాగము 4-సీలో తెలుగులో ప్రాధికార పాఠముల ప్రచురణ — ఉత్తరువులు — జారీ.

న్యాయ (డి) శాఖ

జి.ఓ.యమ్.యస్.నెం. 84 **తేదీ: 03-12-2019.**

ఉత్తర్వు:

ఈ క్రింది అధిసూచనను ఇంగ్లీషు మరియు తెలుగు భాషలలో ఆంధ్రప్రదేశ్ గెజెటులో అసాధారణ సంచికలో ప్రచురించవలెను. ఈ అధిసూచనకు గల అనుబంధములో పేర్కొనిన రాష్ట్ర చట్టముల యొక్క తెలుగు అనువాదములను ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచిక భాగము 4-సీలో ప్రచురించవలెను.

అధిసూచన

ఈ అధిసూచనకు గల అనుబంధములో పేర్కొనిన రాష్ట్ర చట్టముల యొక్క తెలుగు అనువాదములు తెలుగులో ప్రాధికారిక పాఠములుగా భావింపబడుటకుగాను ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచికలో ప్రచురించుటకై ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టము, 1966 (1966 లోని 9వ చట్టము) యొక్క 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఇందుమూలముగా ప్రాధికారము ఇచ్చుచున్నారు:

అనుబంధము

1. ఆంధ్రప్రదేశ్ వినియోజన (నెం.3) చట్టము, 2019 (2019లోని 18వ చట్టము)
2. ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను చట్టము, 2019 (2019లోని 19వ చట్టము)
3. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019 (2019లోని 20వ చట్టము)
4. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ కమీషను చట్టము, 2019 (2019లోని 21వ చట్టము)
5. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (సవరణ) చట్టము, 2019 (2019లోని 22వ చట్టము)
6. ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2019 (2019లోని 23వ చట్టము)
7. ఆంధ్రప్రదేశ్ (అన్ని నామనిర్దేశిత పదవులలో బీసీలు, ఎస్‌సీలు, ఎస్‌టీలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషన్) చట్టము, 2019 (2019లోని 24వ చట్టము)
8. ఆంధ్రప్రదేశ్ (నామనిర్దేశంపై ఇచ్చిన పనుల కాంట్రాక్టులు మరియు సర్వీసు కాంట్రాక్టులలో బీసీలు, ఎస్‌సీలు, ఎస్‌టీలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషను) చట్టము, 2019 (2019లోని 25వ చట్టము)
9. ఆంధ్రప్రదేశ్ (నామనిర్దేశంపై ఇచ్చిన పనుల కాంట్రాక్టులు మరియు సర్వీసు కాంట్రాక్టులలో మహిళలకు 50 శాతం రిజర్వేషను) చట్టము, 2019 (2019లోని 26వ చట్టము)
10. ఆంధ్రప్రదేశ్ (అన్ని నామనిర్దేశిత పదవులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్) చట్టము, 2019(2019లోని 27వ చట్టము)
11. ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) చట్టము, 2019 (2019లోని 28వ చట్టము)
12. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు/ఫ్యాక్టరీలలో స్థానిక అభ్యర్థులకు ఉపాధికల్పన చట్టము, 2019 (2019లోని 29వ చట్టము)
13. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2019 (2019లోని 31వ చట్టము)
14. ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) చట్టము, 2019 (2019లోని 32వ చట్టము)
15. ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (రెండవ సవరణ) చట్టము, 2019 (2019లోని 33వ చట్టము)
16. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల (న్యాయపరమైన ముందు-సమీక్ష ద్వారా పారదర్శకత) చట్టము, 2019 (2019లోని 34వ చట్టము)
17. రిజిస్ట్రీకరణ (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2019 (2019లోని 35వ చట్టము)

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి ఉత్తర్వు మేరకు మరియు వారి పేరిట)

జి. మనోహర రెడ్డి,
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయ, శాసన వ్యవహారములు
మరియు న్యాయపాలన, న్యాయశాఖ.

ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు, ముత్యాలంపాడు, విజయవాడ.
ఈ అధిసూచనను ప్రచురించవలసిందిగాను మరియు ఇది ప్రచురించబడిన గెజెటు తేదీ, భాగమును, ప్రచురించబడిన గెజెటు సంఖ్యను ఈ శాఖకు తెలుపవలసిందిగాను కోరడమైనది.

సమాచార పౌర సంబంధశాఖ డైరెక్టరు, వెలగపూడి, అమరావతి.
శాసనసభ కార్యదర్శి, వెలగపూడి, అమరావతి.
వయోజనాభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ, వెలగపూడి, అమరావతి.
ఎస్/సి

//ఉత్తర్వు మేరకు నకలు పంపడమైనది//

విభాగాధికారి